క్లుప్తంగా

ఏఎంసీ పన్ను వసూళ్లకు కృషి

చీరాల టౌన్: చీరాల వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని పన్నుల వసూళ్లను త్వరగా పూర్తిచేస్తామని ఏఎంసీ సెక్రటరీ ఎస్.రాణి తెలిపారు. శనివారం మండలంలోని ఈపురుపాలెం ఈస్ట్, దండుబాటలోని చెక్ పోస్టులను సెక్రటరీ పరిశీలించారు. చెక్‌పోస్టులకు చెందిన రికార్డులను పరిశీలించారు. అనంతరం ఏఎంసీ సెక్రటరీ మాట్లాడుతూ చీరాల వ్యవసాయ మార్కెట్ పరిధిలో 2024–25 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి పన్ను వసూళ్లు రూ.3.50 కోట్లు ఉండగా రూ.2.09 కోట్లు వసూళ్లు అయ్యాయని మిగిలిన రూ.1.50 కోట్లను త్వరగా వసూళ్లు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. వసూలు చేసిన పన్నులను ప్రభుత్వ ఖాతాకు జమచేస్తున్నామని తెలిపారు. చీరాల నియోజకవర్గంలోని ఈపురుపాలెం ఈస్ట్ (బైపాస్‌లోని హాయ్ రెస్టారెంట్), దండుబాట, పందిళ్లపల్లిలో మొత్తం మూడు వ్యవసాయశాఖ చెక్‌పోస్టులు ఉన్నాయని తెలిపారు. అలానే రైతులు పండించిన పంటలను నిల్వ చేసుకునేందుకు 5000 మెట్రిక్ టన్నులు గోడౌన్ ఉందని, వీటిలో రైతులు నిల్వ చేసుకునే వాటి కోసం అద్దెకు ఇస్తున్నామని తెలిపారు. పన్నులు చెల్లించాల్సిన వారు విధిగా ఏఎంసీకి పన్నులు సకాలంలో చెల్లించాలని కార్యదర్శి రాణి సూచించారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



క్రీస్తు జననం నాటిక ప్రదర్శిస్తున్న చిన్నారులు

చీరాల రూరల్: క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని స్థానిక మరియమ్మపేటలోని సెయింట్ ఆన్స్ స్కూల్లో శనివారం మేరీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలను సుందరంగా అలంకరించారు. క్రీస్తు జననం తెలిపే విధంగా చక్కని ప్రతిమలు ఏర్పాటు చేసి లైటింగ్‌తో అలంకరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బాపట్ల ఉడా చైర్మన్ సలగల రాజశేఖర్ పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో స్కూలు ప్రిన్సిపల్ సిస్టర్ జీనా జేవియర్, కరస్పాండెంట్ సిస్టర్ ఎల్లా ట్రిసా, స్కూలు పూర్వ విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని వినతి



న్యాయమూర్తి మిశ్రాకు పుష్పగుచ్ఛం అందజేసి సమస్య విన్నవిస్తున్న న్యాయవాది సుధాకర్

ఇంకొల్లు (చినగంజాం): హైకోర్టులో అడ్వకేట్ అసోసియేషన్‌ను బలోపేతం చేసేందుకు తమకు సహకారం అందించాలని ఇంకొల్లుకు చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది కట్టా సుధాకర్ సుప్రీం కోర్టు న్యాయమూర్తి ప్రశాంత్ కుమార్ మిశ్రాను కోరారు. శనివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సందర్శించేందుకు వచ్చిన ఆయనను సుధాకర్ కలిశారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి ప్రశాంత్ కుమార్ మిశ్రాను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఘనంగా సన్మానించారు. హైకోర్టు చీఫ్ జడ్జి జస్టిస్ ధీరజ్ కుమార్ ఠాకూర్, అసోసియేషన్ అధ్యక్షులు కే చిదంబరం, సెక్రటరీ ఎస్ శ్రీహరి, కమిటీ సభ్యులు ఆయనను సన్మానించిన వారిలో ఉన్నారు. కట్టా సుధాకర్ ఆయనను కలిసి న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ట్రాఫిక్ వలయంలో చిక్కుకున్న అంబులెన్స్



ట్రాఫిక్‌లో చిక్కుకుపోయిన అంబులెన్స్

పర్చూరు (చినగంజాం): పర్చూరు బొమ్మల సెంటర్‌లో ట్రాఫిక్ వలయంలో శనివారం ఓ అంబులెన్స్ చిక్కుకుంది. చీరాల నుంచి అత్యవసరంగా గుంటూరు మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం అత్యవసరంగా రోగిని తీసుకెళ్తున్న అంబులెన్స్ పర్చూరు బొమ్మల సెంటర్‌లో టిప్పర్‌లు ఆగిపోవడంతో నిలిచిపోవాల్సి వచ్చింది. అత్యవసరంగా వెళ్తున్న అంబులెన్స్ చాలా సేపటి వరకు సైరన్ మోగిస్తూ అక్కడే నిలిచి పోవాల్సిన పరిస్థితి దాపురించింది. అంబులెన్స్‌లో ఉన్న రోగి, ఆమెతో పాటు ఉన్న కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. కొంత సేపటి తరువాత ట్రాఫిక్ క్లియర్ కావడంతో అంబులెన్స్ వెళ్లేందుకు స్థానికులు దారి చూపి పంపించారు. బొమ్మల సెంటర్‌లో ట్రాఫిక్ నియంత్రించేందుకు పోలీసులు లేకపోవడంతో ఇటువంటి సమస్య తలెత్తిందని స్థానికులు, ప్రయాణికులు విమర్శిస్తున్నారు.



చీరాల పట్టణంలో కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు



చినగంజాంలో వృద్ధులకు దుప్పట్లు పండ్లు పంపిణీ చేస్తున్న కన్వీనర్, నాయకులు



ఇంకొల్లులో మాజీ సీఎం జగన్ పుట్టినరోజు నిర్వహిస్తున్న నాయకులు

జననేతకు.. శుభాకాంక్షలు

- ఘనంగా మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు
- సేవా కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులు
- మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు పోరాడాలన్న నాయకులు, కార్యకర్తలు
- హనిమిరెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్, అన్నదానం

అద్దంకి రూరల్/జే.పంగులూరు/బల్లికురవ/మేదరమెట్ల: ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న జననేత, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. చీరాల, అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లో శనివారం పార్టీ శ్రేణులు సేవా కార్యక్రమాలతో ఘనంగా వేడుకలు చేశారు. అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి పానెం చిన హనిమిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్‌చేసి మాజీ సీఎం జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం ఉన్నా లేకున్నా జగన్ మోహన్‌రెడ్డికి ప్రజల్లో ఆదరణ తగ్గలేదన్నారు. రోజురోజుకు పెరుగుతోందన్నారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పేరుతో బూటకపు హామీలిచ్చిన కూటమి ప్రభుత్వం ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు నేటికి ప్రజల్లో తిరుగుతూ చేసిన మంచి చెప్పుకుని ధైర్యంగా తిరుగుతున్నారన్నారు. కూటమి పార్టీల నాయకులు అధికారంలో ఉండి కూడా మంచి చేయలేని సీఎం చంద్రబాబు వల్ల ప్రజల్లో తలదించుకుని తిరుగుతున్నారన్నారు. జగనన్నను ప్రజలు తన గుండెల్లో నిలుపుకున్నారని ప్రజలు పదేపదే జగనన్న పాలననే గుర్తు చేసుకుంటున్నారన్నారు. జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు మట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి సంక్షేమ పథకాల అమలు జగనన్నకే సాధ్యమయిందన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో అన్నదాన వితరణ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

☛ జే.పంగులూరు మండల పరిధిలోని పంగులూరు గ్రామంలో మండల కన్వీనర్ స్వయంపు హనుమంతురావు ఆధ్వర్యంలో మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. కార్యక్రమంలో కార్యక్రమంలో నాయకులు గోపాల్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఖాశీం, మురబోయిన ఆంజనేయులు, ముప్పనేని శ్రీను, సాంబయ్య, బాచిన శ్రీను, కోణతం రామాంజినేయులు, హనుమంతురావు, రాజశేఖర్, పిక్షులు, కె యశ్వంత్, సుబ్బారెడ్డి, పోలయ్య ఎం సృజన్ తదితరులు పాల్గొన్నారు.

☛ బల్లికురవ మండలంలో జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల నుంచే కొణిదెన గ్రామం, ఎస్సీ కాలనీ, బల్లికురవ, వల్లాపల్లి, కూకట్లపల్లి, కొత్తూరు, కొప్పరపాడు, అంబడిపూడి, కొప్పరపాలెం, ఉప్పుమాగులూరు, సోమవరప్పాడు



చినగంజాంలో అన్నదానం చేస్తున్న బ్రహ్మానందరెడ్డి, తదితరులు



అద్దంకిలో కేక్ కట్ చేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి చిన హనిమిరెడ్డి

గ్రామాల్లో కేక్ కట్ చేసి పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

☛ కొరిశపాడు మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జగన్ పుట్టిన రోజును ఘనంగా నిర్వహించారు. పమిడిపాడు సర్పంచ్ పాలపర్తి అంజలి ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. మేదరమెట్ల పార్టీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు కేక్ కట్ చేసి అందరికి పంచారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు జజ్జర ఆనందరావు, పేరం నాగలక్ష్మీ, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్‌లు కోయి అంకారావు, యర్రం రత్నారెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

సుపరిపాలన అందిన ఘనత జగనన్నదే..

చీరాల: పేదల పక్షపాతి, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ ఆదేశాల మేరకు మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, వైఎస్సార్ సీపీ నాయకులు పట్టణంలో వేడుకలను నిర్వహించారు. నాయకులు గడియారస్తంభం సెంటర్‌లోని దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలందరికి అందించి రాష్ట్రంలో సుపరిపాలనను అందించారన్నారు. పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. అనంతరం చీరాల ఏరియా వైద్యశాలలోని బాలింతలకు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ రూరల్ అధ్యక్షుడు ఆసాది అంకాలరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు గవిని శ్రీనివాసరావు, ఎస్సీసెల్ అధ్యక్షుడు వాసిమళ్ల వాసు, మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు బత్తుల అనిల్, కౌన్సిలర్లు గొట్టిపాటి ఎబినేజర్, కంపా అరుణ్, కో–ఆప్షన్ సభ్యులు షేక్ కబీర్, పార్టీ నాయకులు కోడూరి ప్రసాద్‌రెడ్డి, యాతం మేరిబాబు, అశోక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీదే విజయం..

చినగంజాం/మార్టూరు: ఎన్నికలు ఎప్పుడొచ్చిన రాబోయేది వైఎస్సార్ సీపీనేనని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేశారు. మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం చినగంజాం మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి, పార్టీ యువ నాయకుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. చినగంజాం రైల్వే స్టేషన్ సెంటర్, మార్కెట్ సెంటర్, అంబేడ్కర్ సెంటర్‌లలో వైఎస్సార్, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక వృద్ధుల ఆశ్రమం నందు పార్టీ కన్వీనర్ నాగేశ్వరరెడ్డి కేక్ కట్ చేసి వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆసోది బ్రహ్మానందరెడ్డి వద్దులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు అన్నదాన వితరణ చేశారు. మున్నం వారిపాలెం వైఎస్సార్ విగ్రహం వద్ద ఉప సర్పంచ్ బేతాళ మునిరత్నం, అక్కల రామకృష్ణారెడ్డి, శంకర రెడ్డి, రంగారెడ్డి, హేమంత్‌రెడ్డి, సుబ్బరామరెడ్డి, నాగమల్లేశ్వరరెడ్డి, నాగరాజు, ఎం బాబురావు, మాచవరపు రవికుమార్, సుభాని కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల



మేదరమెట్లలో కేక్ కట్‌చేస్తున్న పార్టీ నాయకులు, జగన్ అభిమానులు

పరిషత్ ఉపాధ్యక్షుడు కాటుకూరి బాబురావు, ఎంపీటీసీలు కొండూరిగోవింద్, యల్లావుల తిరుపతిరావు, అద్దూరి శింగరకొండ, ఎన్ సుబ్బారెడ్డి, కొల్లా సుబ్బారావు చౌదరి, ఎస్సీ సెల్ కన్వీనర్ పాదర్తి ప్రకాష్, మేడికొండ సునీల్, బీసీ సెల్ కన్వీనర్ వీ విజయరాం ప్రసాద్, కోమట్ల శివరామరెడ్డి, బొడ్డు ఏడుకొండలు రెడ్డి, కుక్కల రమణారెడ్డి, గుమ్మడి ఉమాశంకర్ రెడ్డి, ఆసోది సూర్యనారాయణరెడ్డి, అక్కల చంద్ర, మార్కాపురం రామారావు, ఆట్ల పోతురాజు, సుభాని, సైదా, రాములు తదితరులు పాల్గొన్నారు.

☛ ఇంకొల్లులో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు ఆధ్వర్యంలో ఇంకొల్లు గ్రామ ప్రధాన కూడలిలోమాజీ సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇంకొల్లు గ్రామ ఉప సర్పంచ్ సయ్యద్ లతీఫ్,చిన్ని పూర్ణారావు, షేక్ బాబుల్లా, అమ్మిశెట్టి శ్రీనివాసరావు, యేజర్ల చంద్రశేఖర్, షేక్ ఉస్మాన్ అలి, మోహనరావు, గుంటూరు శ్రీనివాసరావు, సయ్యద్ సుభాని, నలతోటి సురేష్‌బాబు, బండి సాంబయ్య, మాలిక్, షేక్ షంషుద్దీన్, బండ్ల వెంకట సుబ్బారావు, కట్టా లక్ష్మయ్య, తన్నీరు సూరిబాబు, బాజీ, తానికొండ సురేష్. కాకుమాను బ్రహ్మయ్య. సలీమ్, తాళ్లూరి చక్రవర్తి, కరివాసు, మద్దిరాల జగన్ తదితరులు పాల్గొన్నారు.

☛ మార్టూరు స్టేట్ బ్యాంక్ సెంటర్‌లో మండల పార్టీ నాయకులు జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలు అభిమానులకు పంచిపెట్టారు. స్థానిక వెంకయ్య ఆశ్రమంలో మైనారిటీ నాయకుడు గడ్డం మస్తాన్‌వలి వృద్ధులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

☛ పర్చూరు బొమ్మల సెంటర్‌లో మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి యడం బాలాజీ ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం బీఆర్ అంబేడ్కర్, వంగవీటి మోహనరంగా విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. అభిమానులు హర్షధ్వానాలు, కేరింతల నడుమ జగన్ పుట్టినరోజు కేక్‌ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. పార్టీ సీనియర్ నాయకులు కొల్లా వెంకటరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై



పర్చూరులో జగన్ పుట్టిన రోజు కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు



కొణిదెన గ్రామంలో కేక్ కట్ చేస్తున్న జగన్ అభిమానులు



చీరాల ఏరియా వైద్యశాలలో బాలింతలకు పండ్లు పంపిణీ చేస్తున్న పార్టీ నాయకులు

తప్పుడు కేసులు పెడుతుందని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అనంతరం అన్నదాన వితరణ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కఠారి అప్పారావు, వైస్ ఎంపీపీ పాలేరు వీరయ్య, నాయకులు ముప్పాళ్ల రాఘవయ్య, గాజుల రమేష్, కోట శ్రీనివాసరావు, యద్దనపూడి హరిప్రసాద్, కంచనపల్లి రమేష్,మల్లా శ్రీనివాసరావు, తులసి నాగమణి, గోగుల పూర్ణ, శేషగిరి, ఇసాక్, రోశయ్య, ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు. ముస్లిం, మైనార్టీ యూత్ నాయకులు షేక్ మహబూబ్ సుభాని ఆధ్వర్యంలో నూతలపాడు ప్రధాన కూడలిలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద జగన్ బర్త్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



మార్టూరు స్టేట్ బ్యాంక్ సెంటర్‌లో జగన్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు



పంగులూరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు

గణిత మేధావి రామానుజన్



కొడవలివారిపాలెంలో రామానుజన్ జయంతి వేడుకల్లో ఉపాధ్యాయులు




పందిళ్లపల్లిలో రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

కారంచేడు: సమాజంలో అన్నింటికీ గణితమే మూలమని.. గణితంపై పట్టు ఉన్నవారు ఉన్నత స్థితికి చేరుకోవచ్చని హెచ్‌ఎం పావులూరి శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన మండలంలోని కుంకలమర్రు మొయిన్ ప్రాథమిక పాఠశాల గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన జీవితాన్ని విద్యార్థులకు వివరించారు. కొడవలివారిపాలెంలో హెచ్‌ఎం ఎ ఉమామహేశ్వరరావు రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీ బాబు, బాబ్జి, వీరనస్తమ్, బీ శ్రీనివాసరావు, భానుప్రియ, రాజు, తిమోతీ, కోటయ్య, శ్రీనివాసులు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వేటపాలెం: పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రామనుజన్ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. క్విజ్ పోటీలు, ముగ్గులు, ఆటలు, డాన్స్, పాటలు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో గణత ఉపాధ్యాయులు కటకం నారాయణ, గుంటూరు శివశంకర్, డేవిడ్ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలని వినతి



వినితి పత్రం అందజేస్తున్న కార్మిక సంఘం నాయకులు, కూలీలు

అద్దంకి: పట్టణంలోని పురపాలక పాఠశాలల్లో పని చేస్తున్న దినసరి కూలీలకు వెంటనే వేతనాలు విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు తంగిరాల వెంకటేశ్వర్లు అన్నారు. వెంటనే వేతనాలు ఇవ్వాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబుకు ననివారం వినితి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మున్సిపాలిటీలో 24 మంది శానిటేషన్ వర్కర్లు, మరో 12 మంది రోజువారి వేతన కూలీలుగానూ పనిచేస్తున్నారన్నారు. వారందరికీ గత రెండు నెలలుగా అంటే అక్టోబర్, నవంబర్ నెలల వేతనాలు ఇవ్వలేదని, క్రిస్మస్, సంక్రాంతి పండగలు ఉన్నా వారికి వేతనాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఇప్పటికే విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకుని వెళ్లామని చెప్పారు. కార్యక్రమంలో కార్మికులు రాఘశయ్య, కోటేశ్వరరావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ



పేద మహిళలకు అందించిన కుట్టుమిషన్లు

చీరాల అర్బన్: రోటరీ క్లబ్ చీరాల ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలలో భాగంగా శనివారం స్థానిక రోటరీ భవనంలో రోటరీ క్లబ్ ఆఫ్ బంజారాహిల్స్, బీజీఆర్ మైన్స్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ సంయుక్త సహకారంతో పేద మహిళలకు ఉచితంగా పదిమందికి కుట్టు మిషన్లు అందించారు. పేద మహిళలు ఆర్థికంగా ఉన్నత స్థాయికి వచ్చేందుకు కుట్టు మిషన్లు అందించినట్లు క్లబ్ ప్రతినిధులు తెలిపారు. సహృదయంతో అందించిన కట్టు మిషన్ల ద్వారా ఆర్థికంగా వృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు చందలూరి బాలవెంకటేశ్వరరావు, నక్కల సురేష్‌బాబు, పోలుదాసు రామకృష్ణ, వలివేటి మురళీకృష్ణ, జీవై ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు నిఘంటువులు పంపిణీ



తెలుగు నిఘంటువులు అందజేస్తున్న దాతలు

ఇంకొల్లు (చినగంజాం): మండలంలోని గంగవరం జిల్లా వలేటి కృష్ణయ్య ఉన్నత పాఠశాల విద్యార్థులు 130 మందికి గుంటూరు జిల్లా అంకిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన శ్యామల సుబ్బారెడ్డి, నాగరత్నమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు రఘురామిరెడ్డి, విజయమ్మలు ఆంగ్ల తెలుగు నిఘంటువులు అందజేశారు. ఈ సందర్భంగా రఘురామిరెడ్డి పాఠశాలలో పదో తరగతి పరీక్షలలో ప్రథమ స్థానం పొందిన బాలుడు, బాలికకు రూ.5116లు అందిస్తానని, భవిష్యత్‌లో పాఠశాలకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నార్నే సమత, రిటైర్డ్ హెచ్‌ఎం కరి కమలేశ్వరరావు, అంకిరెడ్డి పాలెం గ్రామాభివద్ధి కమిటీ సభ్యులు దేవగిరి వీర గంగాధర రెడ్డి, మున్నంగి సంజీవరెడ్డి పాల్గొన్నారు.

హెల్మెట్‌తో ప్రాణాలకు రక్షణ

మేదరమెట్ల: ద్విచక్రవాహనాలను నడిపే వారు హెల్మెట్‌ను ధరించడం వలన తమ ప్రాణాలను రక్షించుకోవచ్చని చీరాల డీఎస్పీ మహ్మద్ మొయిన్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మేదరమెట్ల పోలీసు స్టేషన్‌ను ఆయన శనివారం తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించడం పాత కేసుల పురోగతిపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే హెల్మెట్ ధరించడంపై గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ మాట్లాడుతూ ద్విచక్రవాహనాలను నడిపే వారు విధిగా హెల్మెట్ ధరించాలని ఇటీవల కాలంలో ఎక్కువగా ప్రమాదాలు హెల్మెట్ ధరించకపోడం వల్లనే జరుగుతున్నాయన్నారు. కార్యక్రమాల్లో సీఐ మల్లికార్జునరావు మేదరమెట్ల, కొరిశపాడు, జే.పంగులూరు ఎస్ఐలు మహ్మద్ రఫీ, సురేష్, వినోద్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.